

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 13 ఆగస్టు 2025 8 పేజీలు


# నందిపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష
- ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై ఆరా
- పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, ఎరువుల గోడౌన్, నర్సరీ, వెటర్నరీ హాస్పిటల్, ఫైర్ స్టేషన్ల తనిఖీ
- ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నందిపేట మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, పశు వైద్యశాల, నర్సరీ, ఫైర్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికినూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, వెంట వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు (మిగతా 2లో)



## అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- విద్యుత్ పునఃరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ
- 24/7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- వరద పరిస్థితుల ఆధారంగా విద్యాసంస్థలకు సెలవు మంజూరుపై నిర్ణయం
- భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాబోయే 72 గంటలలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైనప్పుడు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ (మిగతా 2లో)



## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు

# జవాబు దారితనంగా పనిచేయాలి

- రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను కచ్చితంగా ప్రదర్శించాలని రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం 2025 పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ (మిగతా 2లో)

# సూర్య కథనానికి స్పందించిన అధికారులు




**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై అభాసు పాలవుతున్న అంగన్వాడి కేంద్రాలు అనే శీర్షిక సూర్య దినపత్రికలో రావడంతో దీనికి స్పందించిన మండల అధికారులు ఎంపీఓ సాయిలు జాన్కంపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తకు పలు (మిగతా 2లో)

## జాతీయత,దేశభక్తి, ఐక్యతను చాటిచెప్పే విదంగా

# బిజెపి భారీ తిరంగా ర్యాలీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఇందూర్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని గాంధీ చౌరస్తా నుండి తిలక్ గార్డెన్ వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. బిజెపి నాయకులు,కార్యకర్తలు యువత విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని గుండెల నిండా దేశభక్తితో భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఇందూర్ నగరం హెూరేత్తి పోయింది. తిలక్ గార్డెన్స్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతలాపన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు... భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో తల్లి భారతవని



దాస్య సంకెళ్లు తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అర్పించడం జరిగిందని వారి బలిధానాల కారణంగా మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకొగాలుగుతున్నాం అని అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటు భారత దేశ ఐక్యతను,జాతీయతను (మిగతా 2లో)



# నందిపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం అయిన పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అంతకుముందు కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కు సూచించారు. హై రిస్క్ కేసులను సీ.హెచ్.సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయాలని అన్నారు. డెలివరీల సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కడ కూడా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరుపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, అలాంటి సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం,



విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాల లో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంబాబును, ఎరువుల గోడౌన్ నిర్వాహకుడు ఎం.కార్తిక్ ను ఆదేశించారు. పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. వెటర్నరీ హాస్పిటల్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి పశు వైద్యాధికారి డాక్టర్ నితీశ్ వర్మ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ ఫైర్ స్టేషన్ ను సందర్శించి, విపత్తులు, అతివృష్టి సంభవించిన సమయాలలో సత్వరమే స్పందించి సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నర్సింగ్ రావును ఆదేశించారు. నూతనంగా నిర్మాణం అవుతున్న ఫైర్ స్టేషన్ భవనం తుది దశ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. అక్కడి నుండి నర్సరీని సందర్శించిన కలెక్టర్, మొక్కలు ఆరోగ్యంగా ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీలో మిగిలి ఉన్న వివిధ రకాల మొక్కలను వేగంగా పంపిణీ చేస్తూ, వాటిని నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రావును ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ సంతోష్ ను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ శ్రీనివాస్ రావు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీశారు. ఈ నెల 13న చేపట్టనున్న మార్కింగ్ మహా మేళాలో లబ్దిదారులు అందరూ మార్కింగ్ పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. గ్రౌండింగ్ అయిన అనంతరం ఇళ్ళ నిర్మాణ పనులు చేపట్టి వేగంగా పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు జవాబు దారితనంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాలలోని సమావేశ మందిరంలో పిఐఓ అధికారులకు అవగాహన సదస్సు జరిగి ంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ చీఫ్ కమిషనర్ మరియు కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రాలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆర్టిఐ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ దరఖాస్తులు మరియు ఫిర్యాదులు తక్కువ అందిన 3 జిల్లాలలో కామారెడ్డి జిల్లా ఒకటని అందుకు అధికారులను అభినందించారు. ఇదే సమయంలో కామారెడ్డి కొత్త జిల్లా కాబట్టి ఆర్టిఐ చట్టం పైన ప్రజలకు మరింత అవగాహ న పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న పాత కేసులను ఈరోజు ప్రత్యేక విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ విధులలో పారదర్శకత జవాబుదారీతనం పెంపొందించే దుకు ఆర్టిఐ 2025 చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. చట్టం ఉద్దేశం ప్రకారం దరఖాస్తుదారు అడిగిన విధంగా నిర్ణీత 30 రోజుల సమయంలో పారదర్శకంగా ఖచ్చితమైన సమాచారాన్ని యధాతథంగా అందించాలని సూచించారు. సమాచారం ఇవ్వడానికి తిరస్కరిస్తే సరియైన కారణాన్ని చూపాలని తెలిపారు. ఆర్టిఐ చట్టం గురించి ఎలాంటి భయం లేకుండా ప్రజలు ఏది అడిగితే అది అందించాలని, ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహించే అధికా రులకు చట్టం ననుసరించి చర్యలు తీసుకొని గరిష్టంగా 25 వేల రూపాయల వరకు ఫైన్ వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను ప్రదర్శించి వాటిలో ఆ కార్యాలయం ద్వారా అందించే సేవలు, అధికారులు, సిబ్బంది, వివరాలు, ఈ సేవలను ఎన్ని రోజులలో అందిస్తారు తదితర వివరాలను ప్రదర్శించాలని అన్నారు. ప్రపంచం లోనే ఏ మూలలో ఉన్న వారైనా కూడా సమా చారాన్ని సులభంగా తెలుసుకునేందుకు, ప్రపంచంలో అందరికీ అందుబాటులో ఉండేలా ఆయా శాఖల వివరాలను ఆన్లైన్లో పొందుపరచ ాలని సూచించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎలాంటి కారణం లేకుండా ఏ ఆఫీస్ నుంచైనా ఏ రూపంలోనైనా సమాచారాన్ని కోరేహక్కు ప్రజలకు ఉందన్నారు. అన్ని కార్యాలయాల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిని, ఏపీఐఓ ను నియమించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం పై ప్రతి ఒక్క అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకొని ఆర్టిఐ మార్గదర్శకాల ప్రకారం అధికారులు స్పందించి పారదర్శకంగా సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈరోజు జిల్లాలో పెండింగ్ లో గల 220 కి పైగా ఆర్.టి.ఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్ లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం ఉద్యమాల ఫలితంగా ఏర్పడ్డది ఆర్.టి.ఐ చట్టం అని, ఆర్.టి.ఐ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పిఐఓలది మరియు ఏపీఐఓ లదేనని, చట్టం ప్రకారం నిర్వర్తించాల్సిన బాధ్య తలను పూర్తిగా తెలుసుకొని దరఖాస్తు దారు కోరిన సమాచారాన్ని స్పష్టంగా నిర్ణీత సమ యంలో అందిస్తే దరఖాస్తుదారుకు అధికారుల పైన మరియు ఆర్.టి.ఐ చట్టం పైన గౌరవం పెరుగుతదని అన్నారు. ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ మోహ్సి నా పర్వీన్ మాట్లాడుతూ నాలుగు నెల క్రితం నూతన స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఏర్పాటు తర్వాత పెండింగ్లో ఉన్న 18 వేల కేసులలో 2300 పైగా కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పిఐఓ అధికారులు ఆర్టిఐ చట్టం అమలుపై లేవనెత్తిన సందేశాలకు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ దేశల భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం అమలై 20 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంగా ఈ సంవత్సరాలలో వచ్చిన కేసులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తు దారు తృప్తి పొందేలా నిర్ణీత సమయంలో సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి, పిఐఓ లు, ఏపీఐఓ తదితరులు పాల్గొన్నారు.




## అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి మానవ మరియు పశువుల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నీటి వనరులు నిండి ఉన్నాయని, ఆకస్మికంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుండి అతిభారీ వర్షం పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పని ఉంటే తప్ప ప్రజలెవరు ఇంటి నుండి బయటకు రావద్దని సూచించారు. ఈత కొట్టడానికి పిల్లలను చెరువులు వాగులలోకి పంపరాదని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లరాదని, రైతులు విద్యుత్ మోటార్ల దగ్గర జాగ్రత్తగా ఉండాలని, వంగిన విద్యుత్ స్తంభాల వద్దకు ప్రజలు వేల రాదని, పాడుబడ్డ ఇండ్లలోకి కూడా ప్రజలు వెళ్లరాదని అన్నారు. ప్రమాదకరంగా వరద నీరు ప్రవహించే లో లెవెల్ వంతెనలు, కల్వర్టులు, కాజ్ వే ల వద్ద ప్రజలు, వాహనాలు వెళ్లకుండా పోలీస్ ఆర్ అండ్ బి/ పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు అప్రమత్తంగా ఉండి బరికేడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. రేపు బుధవారం ఉదయం 11 గంటలకు అన్ని మండల కేంద్రాలలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు విక్టర్, చందర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందించిన అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

సూచనలు చేస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు కూడా పోషక ఆహారాలను అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వండిన వంటలను పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. అన్ని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణ చేస్తామని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. అలాగే గ్రామ పంచాయతీలో పర్యవేక్షణ చేసి గ్రామంలో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి కార్యకర్తలు, ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# జాతీయత,దేశభక్తి, ఐక్యతను చాటిచెప్పే విదంగా బిజెపి భారీ తిరంగా ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

దేశభక్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విదంగా భారత దేశమంతటా నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇందూర్ నగరంలోని గాంధీ చౌక్ నుండి తిలక్ గార్డెన్ వరకు పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. మంగళవారం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి అంటే కారణం మనలో ఉన్న దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలే అని తల్లి తండ్రులు కానీ గురువులు కానీ చిన్నప్పటినుండే పిల్లలలో దేశభక్తి పెంపొందించే విదంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జిజియాభాయ్ ఎలా దేశభక్తిని నూరి పోషిందో ఆ విదంగా ప్రతి ఇంట్లో ఒక శివాజీ మహారాజ్ ను తయారు చేయాలన్నారు సమాజంలో మనుషులు ఎందరో పుడుతుంటారు కానీ చరిత్రలో కొందరే నిలుస్తారు అని అలా చరిత్ర పుటలలో నిలిచినవారిలో భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయ్ లాంటి వీరులను, వీరవనీతలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ దేశాన్ని రెండు వందల సంవత్సరాలు బ్రిటీష్ వాడు పరిపాలించి దోచుకుంటే, మత ప్రతిపదికన ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసింది కాంగ్రెస్ అని కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో తల్లి భరతమాత తల వంటి భాగం కాశ్మీర్ లో మన త్రివర్ణ పతకాన్ని ఎగురవేయలేని పరిస్థితి మనం చూసాం అని కానీ కేంద్రంలో బిజెపి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక ఈ రోజు కాశ్మీర్ వికసిత్ భారత్ లో స్వేచ్ఛ వాయువుని పీల్చుకుంటుందని, దేశంలో శాంతి భద్రతలు కానీ సంక్షేమ ఫలాలు కానీ అట్టడుగు స్థాయి చివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు చేరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు అర్థరహితం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చినరాజులు**

**సూర్య కామారెడ్డి**



వరుసగా ప్రజా క్షేత్రంలో ఓటమి పాల వుతూ తమ తప్పులను తెలుసు కోలేక ఎన్నికల కమిషన్ పై ఆరోపణలు చేస్తున్న ఇండియా కూటమి, రాహుల్ గాంధీ కాంగ్రెస్ MP లు చేస్తున్న అర్థ రహిత ఆరోపణల విషయంలో బీజేపీ జిల్లా కార్యలయంలో విలేకరుల సమా వేశం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ దేశ ప్రయోజనాలే లక్ష్యం గా, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్న బీజేపీ గత మూడు పార్లమెంట్ ఎన్నిక లలో, సగానికి పైగా రాష్ట్రాల్లో ప్రజల మన్ననలు పొంది అధికా రంలోకి వస్తే ప్రజల మధ్య కులాల వారిగా మతాల వారిగా చిచ్చు పెడుతూ ఎప్పటికప్పుడు దేశంపై, సైనికులపై, హిందువపై తన అక్కసును కక్కుతూ ప్రజల చీత్కారాలకు గురవుతూ కూడా ప్రజల నాడి పెట్టుకోకుండా EVM లను తప్పు పడుతూ ఇప్పుడు కొత్తగా ఎన్నికల సంఘం పైనే ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ సారధ్యం లోని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ బద్ధమైన సంస్థ పై ఆరోపణలు చేయ టం విడ్డూరం అని అన్నారు. నరేంద్ర మోదీ గారి సారథ్యంలో బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు ప్రజల్లో ఆదరణ రోజు రోజుకి పెరుగుతు ఒడటం వల్లే రాహుల్ గాంధీ, ఇండియా కూటమి పార్టీలు ఎన్నికల సంఘం పై ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. కర్ణాటక, తెలంగాణ లలో గెలిచి నప్పుడు EVM లపై కానీ, ఎన్నికల సంఘం పై కానీ ఆరోపణలు చేయని కాంగ్రెస్, ఓటమి చెందినప్పుడు మాత్రం EVM లపై ఆరోపించడం సిగ్గుచేటు అని అన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం స్పష్టం చేసిన ప్పటికీ కావాలనే ఆరోపిస్తూ ప్రజలను, మీడి యాను తప్పు తోవ పట్టిస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీకాంత్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వేణు నాయకులు సురేష్ సంతోష్ రెడ్డి రవీందర్ రాజేష్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ కార్పోరేట్ ఆగస్టు 13న అన్ని సంఘాలు విజయవంతం చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్**

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నాందేవాడ సిఐటి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ సంపద 60 శాతం పెట్టుబడిదారులకు అనుకూలంగా దోసి పెడుతున్నారని ఒక శాతం సంపద పేద ప్రజల్లో ఉందని ఆదానీ అంబానీ వ్యాపారం కోసం ఈ దేశంలో ఉన్న వ్యవసా రంగాన్ని కార్పొరేటీ కరుణ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికే ఈ దేశంలో త్వరంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ కర్ణ కోసం తాత లాడుతూ ఉన్నారని అన్నారు1942లో ఆనాడు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం కొనసాగిందని ఆ స్ఫూర్తితో భారతదేశంలో క్విట్ కార్పోరేట్ నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు అఖిలభారత స్థాయిలో అన్ని సంఘాలను కలుపుకొని విజయవంతం చేయాలని పిలుపుల లను విజయవంతం చేయాలని కోరారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత దేశంలో 25% సుంకాలు విధిస్తామని చెప్పినప్పటికీ నరేంద్ర మోడీ మాట నిలపటం లేకపోవడం కారణమేమిటిని భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ వేటనే తప్ప మరొకటి కాదు అని అన్నారు ప్రపంచ మార్కెట్లో చెమురు ధరలు తగ్గినప్పటికీ భారతదేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకుండా ఆదానీ అంబానీ లాంటి పెట్టుబడే దారులకు లాభాలు తీసుకురావడానికి ఆ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు వైపు వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ కర్ణ చేయటం కోసం నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అందుకే నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 13న క్విట్ కార్పోరేట్.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ లింగాల కిష్టా గౌడ్ కుమారుని వివాహం మంగళవారం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధి మహమ్మద్ ఇలియాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బైండ్ల సుదర్శన్, గాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ రావు, ప్రణాళిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల దశరథం నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో, అంతర్జాతీయ యువజన దినోత్సవం

**సూర్య కామారెడ్డి**




స్థానిక ఆర్కె డిగ్రీ మరియు పీజీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా "స్థానిక యువత చర్యలు – స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు మరియు భవిష్యత్తు" అనే 2025 థీమ్ పై మోటివేషనల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. బి. అంజయ్య, అసిస్టెంట్ ప్రొఫె సర్ మాట్లాడుతూ – "యువత దేశ భవిష్యత్తు. ప్రతి యువకుడు లక్ష్యం పెట్టుకొని కృషి చేస్తే, సమాజం అభివృద్ధి దిశగా వేగంగా సాగుతుంది" అని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా డా. ఎం. జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ మాట్లాడుతూ – " స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో స్థానిక యువత ముందుండాలి. చిన్న ప్రయత్నాలు పెద్ద మార్పులు తీసుకొస్తాయి" అని అన్నారు. ప్రోగ్రామ్ చైర్మన్ పున్నా రాజేష్ (లెర్నింగ్ ఫెసిలిటేటర్) కార్యక్ర మాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షుడు Rtn. యాచం శంకర్,Rtn. సుధాకర్ , కార్యదర్శి Rtn. సబ్బని కృష్ణ హరి, కోశాధికారి Rtn. పరుష వెంకటరమణ ఆర్కే డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ గోవర్ధన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బాలు, AO శ్రీధర్,NSS కోఆర్డి నేటర్ లింగం,ప్రశాంత్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోకర్ నుంచి ఇందూర్ కు గంజాయి రవాణా

**- యువకుడు అరెస్ట్**

**- 6.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం**

**సూర్య ఇందూర్**



మహారాష్ట్ర లోని బోకర్ తాలూకా నుంచి నిజామాబాద్ కు గంజాయి రవాణా చేస్తు క్రయ విక్రయాలు చేస్తున్న యువకుడిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు.ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళ వారం ఖిల్లారోడ్ లోని అమన్ నగర్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లలో షేక్ మీరాజ్ అనే యువకుడు బైక్ పై వెలుతుండగా తనిఖీ చేయడ ంతో అతని వద్ద 6.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని బోకర్ తాలూకా కు చెందిన ఫారుఖ్ ఖురేషీ నుంచి నిజా మాబాద్ కు చెందిన మేరాజ్ గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా విక్ర యాలు చేస్తున్నట్టు విచారణలో తెలిందని ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ తెలిపారు. ఫారుక్ పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల లో ఎస్ఐ నర్సింహచారీ, సిబ్బంది విష్ణు,భూమన్న, అవినాష్,బోజన్న, ఉత్తమ్,శ్యామ్ తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామిఆలయంలో అన్నదానం

**సూర్య నసురుల్లాబాద్.**



నసురుల్లాబాద్ మండలం బొమ్మన్ దేవ్‌పల్లి గ్రామంలోని పోశెట్టిపల్లి శివారు లోబంగ్లా భక్తాంజనేయ స్వామి వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని అనుసూరి శ్రీనివాస్ నిర్వహించారు. అన్నదానకార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, నస్రుల్లాబాద్ మండల సీనియర్ నాయకులు పెరిక రామన్న, అరిగే నారాయణ, అనిల్ సెట్ గుప్తా, కందిపెద్దమల్లేష్, ఉల్లెంగ గోపి, పర్వయ్య, కిష్టయ్య, ఆకుల శ్రీనివాస్, కొప్పుల సాయిలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నగలు చోరీ

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని గుడి తాండకు చెందిన రత్నవత్ గంగ అలియాస్ రాధిక తాను ఇంట్లోని బీరువాలో దాచిన మూడు తులాల బంగారు అభరణాల గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు ఠాణాలో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**



మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన నరేందర్ (34) అనే యువకుడు సోమవారం మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహి స్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతనిని మంగళవారం జిల్లా కేంద్రం లోని రెండవ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర చగా మద్యం సేవించిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు, 200 రూపాయల జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు వెళ్ళవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు

## ఘనంగా శ్రీ రంగనాతన్ జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి**



జిల్లా గ్రంథాలయ సంస్థ కామారెడ్డి నండి చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి SR రంగనాతన్ జయంతి ని ఘనముగా నిర్వహించారు.. 12th August 2025* *On the occasion of 134 Birthday of padma shri Dr. S. R. Ranganath an father of library Science in india.*జాతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్. ఎస్.ఆర్. రంగ నాథన్ గ్రంధాల యోధ్యమములోని ప్రముఖులలో ఒకరు. ఈయన పుట్టిన రోజును జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటారు. జాతీయ గ్రంథాలయ దినోత్స వం ప్రతి సంవత్సరం ఆగస్టు 12న భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తారు. భారతదేశ గ్రంథాలయ పితామహుడు ఎస్. ఆర్.రంగనాథన్ గుర్తుగా ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 12న జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం లైబ్రేరియన్స్ డే జరుపుకుంటారు ఈ కార్యక్రమం లో గ్రంధాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## వృద్ధుల, కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి

**సూర్య- భిక్కనూరు**




మహిళా సమైక్య ద్వారా వృద్ధ మహిళల కోసం, కిశోర బాలికల కోసం నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, ఐకెపి ఫైనాన్స్ డిపిఎం రాజయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షులకు, వివోఏలకు సోషల్ మొబైల్ జేషన్ పై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపిఎం సాయిలు మాట్లాడుతూ మహిళా సమైక్య ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రుణాలను అందించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు రాజమణి, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు వివోఏలు పాల్గొన్నారు.

# 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన నున్న మహిళా సమైక్య సభ్యులు అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారతదేశ రాజధాని ఢిల్లీలో జరిగే 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లాకు చెందిన ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొననున్న కామారెడ్డి జిల్లా నుండి ముగ్గురు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు ఎన్ఆర్ఎల్ఎమ్ ద్వారా అమలవుతున్న "లక్పతి దిది "అనే కేటగిరి నుండి కేంద్ర రాష్ట్రం నుండి ఐదుగురు మహిళ సంఘ సభ్యులకు అవకాశం లభించగా ఇందులో ముగ్గురు మహిళలు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు కావడం విశేషం ఢిల్లీలో జరగబోయే కార్యక్రమానికి లింగంపేట మండలానికి చెందిన ఒకరు కామారెడ్డి బీర్కూర్ మండలాలకు చెందిన మరో ఇద్దరు మహిళలు లింగంపేటకు చెందిన మహిళ గడ్డం సులోచన కామారెడ్డికి చెందిన గరిగే



గోదావరి బీర్కూరు మండలం నుండి బంధువుల సవిత లు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన డానికి అర్హత సాధించినందుకు కామారెడ్డి జిల్లాకే గర్వకారణం అని జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఢిల్లీలో జరిగే 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనను న్న మహిళా సంఘ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ గారిని ఐ డి ఓ సి లో కలెక్టర్ కార్యాలయం నందు కలుసుకొని వీరితోపాటు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డిఆర్డిఓ ఎం సురేందర్ మరి అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి జిల్లా కలెక్టర్కు పరిచయం చేసి ఈ ముగ్గురు ప్రతినిధులు ఆగస్టు 15న ఢిల్లీలో ఢిల్లీలో జరిగే స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేకహోనికులు హాజరవుతున్న సందర్భంలో జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ మన జిల్లా ఖ్యాతిని పెంచే విధంగా కృషి చేయాలని వారికి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్ అదనపు డి డి ఆర్ డి ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యులను చేసేందుకే నవభారత్ సాక్షరత కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



నిరక్షరాస్యులైన వారిని గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే నవభారత సాక్షరతా కార్యక్రమమని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని ఉపాధ్యాయులకు, బుక్ కీపర్స్ కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి జి మహిపాల్ రెడ్డి, జయరాం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వివోఏలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి విద్యని అందించాలి

**- మండల విద్యాధికారి వెంకన్న**

**సూర్యబీర్కూర్**



ప్రతి ఒక్కరికి విద్యని అందించాలని బీర్కూరు మండల ఎంఈఓ వెంకన్న తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించినటువంటి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దే శించి పలు సూచనలు చేశారు. మండల పరిధిలో శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు గ్రామస్థాయిలో స్వచ్ఛందంగా బోధకులకు శిక్షణ ఇవ్వాలని 100% అక్షరాస్యత సాధించడానికి వాలంటీర్ టీచర్స్ కు ప్రేరణ కార్యక్ర మాలు నిర్వహించాలని, ఒక్కొక్క వాలంటీర్ కి పదిమంది నిరక్షరాస్యులు కేటాయించడం తో పాటు 90 రోజులపాటు ఉచిత బోధన సాగించడం ద్వారా చదవడం, రాయడం, అక్షరాలు గుర్తించడం సంఖ్యాశాస్త్రం తో పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరుస్తూ వృత్తివిద్యా నైపుణ్యాలు నేర్పించాలని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమం తర్వాత పరీక్ష నిర్వహించి 33% మార్కులు సాధించిన ట్లయితే వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుం దని ఈ అవకాశాన్ని గ్రామాల్లో ఉన్నటువంటి నిరక్షరాస్యులు అందరు కూ డా సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలలో నిరక్షరాస్యులు లేకుండా చేయడమే ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త గోవింద రావు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తిలకేశ్వరి రఘు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, మండల ఆర్పీలు నాగరాజు, దుర్గ ప్రసాద్ మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందం అవగాహన

**సూర్య- నవీపేట్**




జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం పోలీస్ కళాబృందం వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు నాటికలు, పాటల రూపంలో వివిధ సామాజిక అంశాలపై విలువైన సందేశాలను అందించారు. విద్యార్థులకు కొత్త చట్టాలు, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తుపదార్థాల గురించి వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ తెలియని నంబర్ నుంచి వచ్చే కాల్స్ కు స్పందించవద్దని, 100 లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మహిళలు ఆపాకార్యానికి గురైనప్పుడు షీ టీం నెంబర్ 8712659795 లేదా 100 కు కాల్ చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు సిఈఐఆర్ ద్వారా రికవరీ చేయించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, కళాబృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండవ వార్డ్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించండి

**- వినతి పత్రం అందించిన రెండవ వార్డ్ కాలనీవాసులు..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని రెండవ వార్డ్ పరిధిలో తలెత్తిన లో వోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వి కే వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించినవిద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెండవ వార్డు తరఫున విద్యుత్ శాఖ ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి, ఇంచార్జ్ ఏఈ వెంకటస్వామి లకు వినతిపత్రం అందజేశారు. రెండవ వార్డ్ పరిధిలో విద్యుత్ వినియోగం పెరగడంతో అక్కడ లో ఓల్టేజ్ సమస్య బాగా పెరిందని దీంతో ఇళ్లలోని విద్యుత్ ఉపకరణా లు కొన్ని కాలిపోతుండగా, మరి కొన్ని అసలు పనిచేయడం లేదని స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఇకపై నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, లో వోల్టేజ్ సమస్యను వారంలోగా పరిష్కరి స్తామని విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు ,కార్యక్రమంలో కాలనీవాసులు మహేష్, నరేష్, ప్రవీణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ

**- చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి - ఎస్సై భార్గవ్ గౌడ్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ మంగళవారం ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. 25 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు అందజేసినట్లు ఆయన తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొంటూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని సూచించారు. విద్య నభ్యసించడం తోపాటు క్రీడల పైన ఆసక్తి కనబర్చాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే 100కు డయల్ చేయాలని ,లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు, బాలికల రక్షణకు ఎల్లవేళలా తాము అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. మంచిగా చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తువులు పంపిణీ చేయడం అభినందనీయ మని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రామిరెడ్డి,పీఈటీ సభాత్ కృష్ణ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య- బిక్కనూర్**



మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కుమ్మరి అశోక్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధి మహమ్మద్ ఇలియాస్ మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్న అశోక్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్,మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు దశరథం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## భారతీయ కిసాన్ సంఘ్ (రైతు సంఘం) మండల కమిటీ ఎన్నిక

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్ గల్ మండల భారతీయ కిసాన్ సంఘ్ రైతు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కామారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షులు విట్టల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పెద్ద కొడప్ గల్ మండల కేంద్రం లోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని రైతుల సమస్యల పరిష్కారానికై కిసాన్ సంఘం పని చేస్తుందని తెలిపారు. మండల అధ్యక్షులు గా బస్వారా జ్ దేశయ్, ఉపా ధ్యక్షులుగా జైత్రం, గిరప్ప, కార్యదర్శి బోడి రాజు, సహా య కార్యదర్శి గా బోడి మల్లికార్జున్, రంజిత్, సభ్యులు గా గురుదాస్, గోపాల్ సింగ్, జైపాల్, జక్కుల అంజయ్య, రాజు, హనుమంతరావు పటేల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షులు విట్టల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత రావు, పెద్ద కొడప్ గల్ గ్రామ భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షులు కుమార్ సింగ్, ఉపాధ్యక్షులు అబ్రోజ్ కార్యదర్శి మహేందర్, రైతులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ అధ్యక్షుడిగా ఎన్. రాజుదాస్

**సూర్య పిట్లం**



మండల కేంద్రం అయిన పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ మండల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పిట్లం మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం. యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్. రాజుదాస్, ఉపాధ్యక్షుడిగా డి. నరేష్, సెక్రటరీగా ఎం. సురేష్, ఆర్గనైజేషన్గా ఎం.ప్రశాంత్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని పలువురు సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామికి అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి

**సూర్య ఇందూర్**

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాదులో తెలుగుశాఖ అధ్యక్షులుగా, ఎన్సిసి అధికారిగా విధులు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ డాక్టర్ మేకల రామస్వామికి కళాశాల విద్య కమిషనర్ అసోసి యేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, కార్యాల య బృందం డాక్టర్ రామస్వామిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ..విధుల



పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, నిరంతరం చురుకుగా పనిచేసే తత్వం ఉన్న అధ్యాపకుడు డాక్టర్ రామస్వామి అని అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, అకడెమిక్ కోఆర్డినేటర్ నహేదా బేగం, స్టాఫ్ క్లబ్ కన్వీనర్ డా. రంజిత, పీఆర్.ఓ. డాక్టర్ దండు స్వామి, వినయ్ కుమార్, రమేష్ గౌడ్, రామకృష్ణ, అనసూయ, ఉమాకిరణ్, గంగా ధర్, నరేష్ కుమార్, వెంకటేష్ గౌడ్, సూపరిండెంట్ ఉదయభాస్కర్, తదితర అధ్యాప కులు, కార్యాల య ఉద్యోగులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దర్నా

**సూర్య బాల్కొండ**



తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యు సి ఎల్) ఆధ్వర్యంలో కిసాన్ నగర్ శివాజీ బీడీ సెంటర్ వద్ద ధర్నా నిర్వ హించి మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న మాట్లాడుతూ శివాజీ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు గత కొన్ని రోజులుగా కేవలం 9 నుండి 10 రోజుల పని దినాలు కల్పిస్తున్నారని దీని ద్వారా భవిష్యత్తులో కార్మికులకు హాజర్ శాతం చూయించి ప్రభుత్వాలు పెన్షన్ నిరాకరించే ప్రమాదం ఉందని కాబట్టి కార్మికులందరికీ 26 రోజుల పని దినం కల్పించాలని అదేవిధంగా నాణ్యమైన తునికాకు తంబాకు ఇవ్వాలని కార్మికుల సంఖ్యకు తగ్గట్టుగా పిఎఫ్ ఖాతాలు ఇయ్యాలని చాటన్ పేరుతో బీడీ కార్మికుల నుండి టేకేదార్ నుండి దోపిడి ఆపాలని వెయ్యి బీడీలకు సరిపడా తునికాకు తంబాకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో ఏరియా నాయకులు ఎండి నజీర్ నిమ్మల నిఖిల్ కృష్ణవేణి దేవగం గు లావణ్య లత సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామం లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పుణ్యా రాజు 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ ఆసు పత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చాకులింగం, అధ్యక్షుడు జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశా ధికారి వంశీ రెడ్డి తదితరులు శిబిరంలో పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి పది మంది అరెస్టు

**సూర్య పెద్ద కొడప్గల్**

పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న పక్కా సమా చారంతో దాడి చేసి వారి నుండి 14430/- నగదు, 9 సెల్ ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు, ఒక కారు స్వాధీనం చేసుకొని వారిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయుత

**సూర్య- నవీపేట్**



మండలంలో గల కోస్లీ గ్రామా నికి చెందిన నిరుపేద కుటుం బానికి మీకోసం మేము సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ఆర్థిక చే యూత అందిం చింది. గుంజల పోసాని అనారోగ్యంతో మృత్యువా త పడింది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మీకోసం మేము సేవా సంస్థ సభ్యులు 8 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు భీమర్తి మోహన్, సుంకరి మైపాల్, సాధుల నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి మండలంలోని తాండూర్ గ్రామా నికి చెందిన యువకుడు సూర్య ప్రతాప్ రెడ్డి రూ.5,000 వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు. అయ్యప్ప సేవాసమితి సభ్యులు వంశీకృష్ణ గౌడ్ తెలిపారు.ఆలయ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సాయం చేసిన యువకుడు సూర్య ప్రతాప్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, శివ, కిష్టపర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని స్థానిక గాంధీ గంజ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో నూత నంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల మంగళవారం అదనపు చైతన్య రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెటిం గ్ పర్యవేక్షించడంలో ఈసీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇక్కడ జరుగుతున్నటువంటి మోసాలను చిన్నచిన్న దొంగతనాల ను ఇట్టే పసిగట్ట పసిగట్టేయవచ్చని అందుకే సీసీ కెమెరాలు ఉపయోగం ఎంతగానో అవసరం ఉంటుందని దీనికి ముందుకు వచ్చిన దాతలు ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మార్కెట్ కమిటీ సిబ్బంది ఇతర వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష 200 రూపాయల జరిమానా

**సూర్య కామారెడ్డి**



మంగళవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి రెండు రోజులు జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా విధించిన II nd class Magistrate టీ. చంద్రశేఖర్ కాసం నిఖిల్ సన్నాఫ్ అంజయ్య వయసు 26 క్యా సం పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం సేవించి వాహనం నడిపిస్తుండగా పోలీసుల తనిఖీల్లో భాగంగా అతన్ని తనిఖీ చేయడం జరిగిందని దీంతో మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు నిర్ధారణ కావడంతో అతనిని వెంట నే పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ చంద్రశేఖర్ ఆయనకు రెండు రోజుల జైలు శిక్షతోపాటు 200 రూపా యల జరిమానా విధించినట్లు కామారెడ్డి పట్టణ పోలీసులు తెలిపారు.

# ఒకరికి రెండు రోజుల జైలు

**సూర్య - నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల లో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతు పట్టుబడిన మహంతం గ్రామానికి చెందిన కుర్మ రాజన్న (35) ను మంగళవారం కోర్టులో హాజరు పరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# వికలాంగ విద్యార్థులకు పిజియోథెరపి పరీక్షలు

**సూర్య పిట్లం**



మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో విక లాంగ విద్యార్థుల కోసం మంగళవారం పిజియో థెరపి క్యాంపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐఈఆర్పి కమల్ కిషోర్ మాట్లాడుతు. పిజియోథెరపి క్యాంపులో వైద్యురాలు సారిక కేంద్రంలోని వికలాంగ చిన్నారులకు పరీక్షలు నిర్వహించారని అన్నారు. అదే విధంగా వికలాంగ చిన్నారులకు ఇంటి వద్ద చేసే వ్యాయామం గురించి ఆమె చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్, ఉపాధ్యాయులు, వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ స్మార్ట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం...

**సూర్య ఇందూర్**




తెలంగాణ రాష్ట్రంలోని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసి యేషన్ ఆఫ్ తెలం గాణ బి స్మార్ట్ సంఘం నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటన చేసి ఆర్మూరు డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి హాజరై నూతన కమిటీని నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి దాదాపు 200 ప్రైవేట్ పాఠశాలలను సభ్యులుగా తీసుకోవడం జరిగింది. త్వరలో జిల్లా కమిటీని ప్రకటిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో బి స్మార్ట్ ట్రెజరర్ శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు బుజ్జ సత్యం,రహమద్ షఫీ, దయాకర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షు లు నారాయణరెడ్డి, కోశాధికారి మేనేజర్ రావు నిజామాబాద్ జిల్లా కోఆర్డి నేటర్ నందు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**సూర్య బాల్కొండ /మెండోరా:**



మెండోరా మండ లంలోని బుస్సా పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం దాతల సహకా రంతో అందించినటువంటి ఏకరూప దుస్తులను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శమంత అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కొందరి దాతల సహకారంతో పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు సుమారు 35వేల రూపాయల రెండు జతల ఏకరూప దుస్తులను అందజేశారని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజే శారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, కవిత సుప్రియ, సౌమ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగంపేట్ ఆదివాసి సంఘానికి ఎంపీ నిధులు మంజురు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండలంలోని నాగంపేట గ్రామం ఆదివాసి నాయక కోడ్ సంఘానికి ఎంపీ అరవింద్ నిధులనుండి నాలుగు లక్షల 50 వేలు రూపా యలు మంజూరైనట్టు పార్టీ అధ్యక్షులు గడ్డం సంతోష్ రెడ్డి తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ అరవింద్ కి , నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లికార్జున రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నిమ్మల శీను, ముసుకు భూమేశ్వర్, దినేష్, జెడి రవి, నాగపేట ఆదివాసి సంఘపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కింద ఉన్న లిఫ్ట్ లా మోటార్లను ప్రారంభించి సాగునీరు అందించాలి

**- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**సూర్య వేల్పూర్**

వర్షాకాలం ప్రారంభం అయ్యి మూడు నెలలు కావస్తున్నా జిల్లాలో కానీ ఇటు బాల్కొండ నియోజకవర్గంలో చెరువులు ఇంకా పూర్తి స్థాయిలో నిండలేదు నిండా లేదు అని అది దృష్టిలో ఉంచుకొని ఎగువ ప్రాంతాల నుండి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీరు రావడం ప్రారంభ మైందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న లిక్తులలో ఉన్న మోటార్లను ప్రారంభించి సాగునీరు కొ రత లేకుండా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎత్తిపోతల మోటార్ల ప్రారంభించినట్లయితే వాటి ద్వారా గ్రామాల్లోని ఉన్న చెరువుల నుండి నిండికుండల మారుతాయని దానివల్ల రైతులకు సాగు మేరకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అలాగే భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం 1086 చెరువులు ఉంటే 377 చెరువులు 25 శాతామే, 424 చెరువులు 50 శాతామే, 204 చెరువులు 75 శాతమే నిండినయి.బాల్కొండ నియోజకవర్గంలో 292 చెరువులకు గాను ఒక్క చెరువు కూడా పూర్తిగా నిండ లదు అన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఒక నెల క్రితమే కాళేశ్వరం రివర్స్ పంపింగ్ స్టార్ట్ చేసి వరద కాలువ ద్వారా నీటిని ఎస్సారెస్పీ కి తీసుకొచ్చినట్లైతే,లిఫ్ట్ లు,వరద కాలువ ద్వారా జిల్లాలో అనేక గ్రామాల చెరువులు నిండేవి,వరద కాలువ , కాకతీయ కాలువ ద్వారా సాగుకు నీరు ఇచ్చే అవకాశం ఉండేదన్నారు.అయినా కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు.

ఈ ప్రభుత్వం కేవలం వర్షాల మీద ప్రాజెక్ట్ లోకి వచ్చే నీటి కోసం ఆధారపడి ఉన్నది అని దుయ్యబట్టారు. సాగు కు నీరు ఇవ్వడానికి సాగునీరు ప్రణాళిక చేయడంలో ఈ ప్రభుత్వానికి అవగాహన లేదు అని అన్నారు .శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు గత కొన్ని రోజులుగా మంచి వరద కొనసాగుతుంది, ప్రస్తుతం 5658 క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతుంది.45 టిఎంసి ల నీటి నిలువ ఉందని తక్షణమే రైతుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు కింద ఉన్న వ్యక్తులలో మోటార్లను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్రవీడి సాగునీరు కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు ఇలాగే ఇంకొన్ని రోజులు కూడా వరద కొనసాగుతుం దని సెంట్రల్ వాటర్ కమిషన్ ఫ్లడ్ ఫోర్కాస్ట్లో పేర్కొంది.కాబట్టి ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పై ఉన్న గుత్ప,అలీ సాగర్,చౌట్ పల్లి హన్మంత్ రెడ్డి లిఫ్ట్,లక్ష్మీ కెనాల్ మరియు అనేక లిఫ్ట్ లను స్టార్ట్ చేసిఆర్మూర్,బాల్కొండ,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అన్ని చెరువులు నింపాలని వరద కాలువ ,కాకతీయ కాలువ ద్వారా సాగు కు నీరివ్వాలని డిమాండ్ చేస్తున్నాం.గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో ఒక ప్రణాళిక ప్రకారం



ఎస్సారెస్పీ పై ఉన్న లిఫ్ట్ మోటార్లు రన్ చేసి నిరంతరం చెరువులు నింపేవారం అని అన్నారు.దీనివల్ల జిలాల్లో అటు బాల్కొండ లో నియోజకవర్గంలో అనేక చెరువులు ఎండాకాలం లో మత్తడి దుంకుతూ నిండుగా ఉండేవి.కెసిఆర్ పాలనలో కాలంతో పని లేకుండా లిఫ్ట్ చేసి, వరద కాలువ ద్వారా, ఇతర మార్గాల ద్వారా నీళ్లు నింపేది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రణాళిక లోపించండం వల్ల చెరువులు నిండక రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది.శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు మంచి వరద వస్తున్నప్పుడు కూడా లిఫ్ట్ ల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు నింపక పోవడం దురదృష్టకరమని అన్నారు రైతుల మీద ప్రేమ ఉండే ప్రభుత్వం ఉంటే రైతుల పరిస్థితి ఇలా ఉండేది కాదు.ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ కు వరద కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి చౌట్పల్లి హన్మంత్ రెడ్డి,గుత్ప,అలీసాగర్ లిఫ్ట్,లక్ష్మీ లిఫ్ట్ మోటార్లు ఆన్ చేసి నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేసి బాల్కొండ,ఆర్మూర్,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో అన్ని చెరువులు నింపే ప్రయత్నం చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ గారిని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. మంగళవారం బిచ్కుంద మండల కేంద్రంలోని మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. పాఠశాల పరిసరాలను, పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి,టాయిలెట్స్, త్రాగునీరు వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను డైట్ మెనూను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు..పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ,చిన్న చిన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు..విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని,అర్థాంతరంగా చదువులు ఆపకూడదని విద్యార్థులకు సూచించారు.చదువు ఒక్కటే మన జీవితాలను మారుస్తుందని, సమాజంలో మనకు గుర్తింపు, గౌరవం ఇస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని,మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకొని కష్టపడి చదివి రాణించాలని విద్యార్థులకు సూచించారు.



## ఎన్ హెచ్ 63 రహదారిపై బ్లాక్ స్పాట్ల గుర్తింపు పర్యవేక్షణ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల పరిధిలోని ఎన్హెచ్63 రహదారిపై మూడు బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. అంక్సాపూర్ బస్టాండ్ నుండి యూనియన్ బ్యాంక్ వరకు ,అలాగే ఐబీపీ పెట్రోల్ బంక్ మార్కెట్ వరకు, నుండి లక్కోరా బస్టాండు నుండి బ్రిడ్జి వరకు ఉన్న ఈ బ్లాక్ స్పాట్లను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య లు పర్యవేక్షిం చారు. అయితే ఈ రోడ్డుపై ఎక్కువ స్థాయిలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని దీని నివారించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నట్లుగా వారు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. సూచనలో భాగంగా వర్షం కారణంగా రోడ్డులో ఎక్కువ గుంటలు ఏర్పాటు వలన ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి మరమ్మత్తులను త్వరగా చేయాలని అన్నారు. ఎన్ హెచ్63 పరిధిలో ఉన్నటువంటి దుకాణాలు అడ్వటైజ్మెంట్ బోర్డు విగ్రహాలు వెనక్కి జరిపించాలని తెలిపారు. గ్రామాల్లో పాఠశాలలు దాటుటకు జీబ్రా క్రాసింగ్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు .కొన్నిచోట్ల జంక్షన్లు మూసివేయడానికి బ్రాకెట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మూలమలుపుల రోడ్డులో విశాలముగా కనబడి విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్లను అవసరం గలచోట్ల ఏర్పాటు చేయాలని అప్రోచింగ్ రోడ్ల వద్ద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారిని కలిపేట టువంటి అన్ని రకాల రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. వేగ నియంత్రణ పరికరాలు బ్యాంకరు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి అనుకున్న గ్రామాలకు వారి సూచనలను మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పోలీసులు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాలకు సహకరించాలని తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ జాగ్రత్త ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. వీరి వెంట జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం సిబ్బంది రామకృష్ణ, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ఆర్మూర్ ఏసీపి వెంకటే శ్వర రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ సీఐ , వేల్పూర్ ఎస్ఐ సంజీవ్ తదితరులు ఉన్నారు.

## అడవి పందుల బీభత్సం - మొక్కజొన్న పంట నష్టపరిశీలన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని బసవన్నపల్లి గ్రామంలో అడవి పందులు పంటలకు నష్టం కలిగించాయి. గ్రామంలోని రైతులు సాగుచేసిన మొక్కజొన్న పొలాల్లోకి అడవి పందులు ప్రవేశించి పంటను ధ్వంసం చేశాయి. ఈ ఘటనపై రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని నష్టాన్ని పరిశీలించారు. వారు పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి, సంబంధిత వివరాలను అటవీ శాఖ (ఫారెస్ట్ డిపార్ట్మెంట్) అధికారులకు ఫార్వర్డ్ చేశారు. రైతులు ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని, పంట రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## ఏటీఎంలో నగదు చోరీకి విఫలయత్నం..

**- పోలీసుల అదుపులో నిందితుడు**

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల ఎస్బిఐ ఏటీఎంలో ఒక వ్యక్తి చోరీకి విఫలయత్నం చేసిన వ్యక్తి పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడని ఎస్ఐ వినయ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ రోడ్డులో గల ఎస్బిఐ ఎటిఎం లో సోమవారం రాత్రి ఒక వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతున్నాడని ఎస్బిఐ కంట్రోల్ రూమ్ నుండి ఫోన్ రావడంతో రాత్రి సమయంలో గస్తీ తిరుగుతున్న పోలీసులు అక్కడికి చేరుకోగా ఒక వ్యక్తి తాగిన మైకంలో ఏటీఎం ను ధ్వంసం చేస్తూ కనబడటంతో అదుపులోకి తీసుకొని విచారించగా తాగిన మైకంలో ఈ విపల యత్నానికి పాల్పడ్డట్టు గుర్తించామని అతనిపై గతంలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని నిందితుడు రెంజల్ మండలం కూనపల్లికి చెందిన శుద్ధపల్లి నరేష్ గా గుర్తించామని. ఎస్బిఐ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

## పలువురికి పరామర్శ

**సూర్య వేల్పూర్**



పచ్చల నడుకుడా గ్రామానికి చెందిన బిజెపి భూత అధ్యక్షుడు గుండం నరేందర్ తల్లి మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి పరామర్శించారు .వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన మోసంపల్లి గంగారం ఆరోగ్యానికి బాగా లేకపోవడంతో ఆయన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్, ప్రధాన కార్యదర్శి లాబిశెట్టి భానుచందర్, కార్యదర్శి సతీష్, నిమ్మల పెద్దన్న, మాజీ ఎంపీటీసీ వల్లం రవి, పోతుల బాలకిషన్ ,కృష్ణారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంఘాల ఏర్పాటు పై మహిళ సమైక్య సమావేశం నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రం లోని మహిళ సమాఖ్య కేంద్రంలో నూత న సంఘాల ఏర్పాటుపై ఏపీఎం శిరీష సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నూత నంగా సంఘ సభ్యులను ఏర్పాటుపై వి ఓ ఏ లకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని, అలాగే 65 సంవ త్సరాలు పైబడిన మహిళలకు కూడా సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉందని మండల సమైక్యలో సోషల్ మొబిలిజెషన్ డిపిఎం సాయి లు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల ంలో పలు గ్రామాలలో 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేయడం జరిగింది. ఇది పేదింటి ఆడబిడ్డలకు గొప్ప వరం. రూపాయి ఖర్చు లేకుండా ఇంటి వద్దకే చెక్కులు అందజే యడం మంచి ఆలోచన.ఎమ్మెల్యే కి ఇంటికి చెక్కు లు పంపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, శ్రీధర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, మండల నాయకులు బీరయ్య, శివయ్య,బలెందర్, దేవి సింగ్ ,గ్రామాల అధ్యక్షులు,సిద్ది రెడ్డి, సాయిలు, విజయ్ రెడ్డి, శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వినయ్ రెడ్డి

**సూర్య మాక్లూర్**



తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధు లిచ్చి సహకరించాలని అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధికి గాను ఎస్డీఎఫ్ నిధుల నుండి రు.20 కోట్లు కేటా యించాలని కోరారు. నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణంనకు, ఆ ర్మూర్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కావాల్సిన వైద్యు లను నియమించి,కావాల్సిన పరికరాలను సమకూర్చాలని వినయ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. వీటికి గాను ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# ఎన్ హెచ్ 63 రహదారిలో బ్లాక్ స్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

సూర్య కమ్మర్ పల్లి

మొత్తం 26 బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత అధికారులతో పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ NH63లో బ్లాక్ స్పాట్‌గా గుర్తించి ప్రమాదకర ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ మరియు నిజామాబాద్ పోలీస్ కమిష నర్.ఈ మధ్య కాలంలో నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో, అట్టి రోడ్డు ప్రమాదల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల కోసం నేడు నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని NH 63 కమర్ పల్లి నుండి బోధన్ వరకు గల 77 కిలోమీటర్లు పరిధిలో గల రోడ్డు ను పోలీస్ శాఖ, R&B శాఖ, NIC శాఖ, పంచాయతీ శాఖ, మోటార్ వెహికిల్ శాఖ,108 సర్వీస్ శాఖ మొదలగు శాఖ ల అధికారులతో సమన్వయంతో క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు.ఈ పర్యవేక్షణ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గౌరవనీయులు టి.వినయ్ కృష్ణ రెడ్డి, ఐ.ఏ.ఎస్., మరియు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గౌరవనీయులు పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., గారు పాల్గొనడం జరిగింది.ప్రజల ప్రాణ రక్షణ కోసం ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఈ దిగువ విధముగా నిర్ణయాలు తీసుకోవడం



జరిగిందివర్షం కారణంగా రోడ్డులో ఎక్కువగా గుంతలు ఏర్పడడం వలన ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని వాటి మరమ్మత్తులు త్వరగా చేయాలని అన్నారు.ఎన్ హెచ్ 63 పరిదిలో ఉన్నటువంటి దుకాణాలు, అడ్వటైజ్మెంట్లు బోర్డ్స్, విగ్రహాలు వెనుకకు జరిపించాలని తెలిపారు. గ్రామాలలో పాదాచార్లు దాటుటకు జీబ్రా క్రాసిం గ్ లైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.కొన్నిచోట్ల జంక్షన్లు మూసి వేయడానికి బారికేడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు.మూల మలుపుల రోడ్డులో రోడ్డులో విశాలముగా కనపడే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఆర్మూర్ పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదం సంఘటన దృశ్యాన్ని తిలకించడం జరిగింది.రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్లను అవసరం గల చోట్ల ఏర్పాటు చేయాలన్నారు. అప్రోచింగ్ రోడ్ల వద్ద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారి ని కలిపేటటువంటి అన్ని రకాల రోడ్లకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.వేగ నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు.బ్లెంకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.కొన్ని గ్రామాలలో గ్రామ ప్రజల నిర్ణయం మేరకు వారి సూచనలను కూడా తీసుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్ణయించి పోలీసులు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో ప్రజల కూడా సహకరించాలని తెలియజేశారు. ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో NH పెర్కిట్ EE మల్ల రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ మంచిర్యాల అజయ్ , RTA అధికారి ఉమా మహేశ్వర్ రావ్, R&B AE సతీష్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం సిబ్బంది రామకృష్ణ, ట్రాఫిక్ ACP మస్తాన్ అలీ , ఆర్మూర్ ACP వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ACP శ్రీనివాస్, I RAD మేనేజర్ శ్రీ వర్షా, 108 EMRI సర్వీసెస్ రామలింగేశ్వర రెడ్డి, అర్మూర్ మున్సిపల్ కమీషనర్ రాజు,భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ, కమ్మర్ పల్లి ఎస్ ఐ జి.అనిల్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కు 10 దరఖాస్తు

సూర్యఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వికెవి ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియో గదారుల సమస్యల పరిష్కార వేదికలో 10 దరఖాస్తులు వచ్చినట్లు ఎడిఈ ప్రసాద్ రెడ్డి తెలిపారు. అందులో 8 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు మిగతా రెండు దరఖాస్తులు త్వరలో పరిష్కరిస్తామని వినియోగదారులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు, ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని లో బీసీ కాలనీలో వోల్టేజ్, నాగిరెడ్డిపేట మండలానికి చెందిన ఓ రైతు వైర్లు కిందికి వేలాడుతున్నాయని కొత్త పోల్స్ వేయాలని దరఖాస్తు చేసినట్లు తెలిపారు, రైతులు, ప్రజలు ఎవరైనా విద్యుత్ సరఫరాకు సంబంధించి సమస్యలు ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులు, ఎవరు కూడా మరమ్మత్తులు చేయకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల ఏఈలు వెంకటస్వామి, నాగరాజ్ ,లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ అధికారుల పై దాడి ఘటన

సూర్య కమ్మర్ పల్లి

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని అమీర్ నగర్ గ్రామంలో అటవీ శాఖ అధికారిల ప్రభుత్వ వాహనం పైకి బ్లేడ్ ట్రాక్టర్ తో దాడి చేసిన అబ్దుల్ జూబెర్ ని రిమాండ్ కి తరలించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే తేదీ 10.08.2025 రోజు రాత్రి అమీర్ నగర్ ఫారెస్ట్ భీట్ లో అటవీ భూమినీ అక్రమంగా దౌర్జన్యంగా చదును చేస్తున్నారని సమాచారం రాగ అటవీ సిబ్బంది అక్కడికి వచ్చారని జుబేర్ అనే వ్యక్తి సిబ్బంది నుండి తప్పించుకోవాలనే ఉద్దేశ్యంతో అటవీ శాఖ ప్రభుత్వ వాహనాన్ని జుబేర్ బ్లేడ్ ట్రాక్టర్ తో పలు సార్లు ప్రభుత్వ వాహనాన్ని ఢీకొట్టి అక్కడి నుండి జుబేర్ దొంగల పారిపోగా,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పవన్ కుమార్ స్థానిక పోలీస్ స్టేటన్లో పిర్యాదు ఇవ్వగ, కేసు నమోదు చేసి,దర్యాప్తులో భాగంగా జుబేర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, ట్రాక్టర్ సీజ్ చేసి రిమాండ్ కి తరలించి నట్లు ఎస్ ఐజి.అనిల్ రెడ్డి తెలిపారు.




## నాణ్యత పర్యవేక్షణ పై అధికారుల అలసత్వం అనే సూర్య కథనానికి స్పందన

సూర్య వేల్పూర్

అంక్సాపూర్ గ్రామంలోని ఎన్ఆర్ఇ జిఎస్ పథకం కింద 10 లక్షల రూపాయల తో పాఠశాల ప్రహరీ గోడ నిర్మి స్తున్న దానిపై నాణ్యత పర్య వేక్షణ పై అధికారుల అల సత్వం అనే శీర్షికను ప్రచురించిన సూర్య కథనానికి ఏ ఈ శ్రీనివాస్ స్పందించి ఇట్టి పనులను ఈరోజు పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కి తగు సూచనలు చేస్తూ పనులను నాణ్యత విధంగా ఉండేలా చూడాలని వారికి తెలియజేశారు. సిమెంట్ కంకర ఇసుక తగిన మోతాదులో కలిపి నిర్మాణాలు చేయాలని సూచించారు. అదేవిధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు.



సూర్య ఎఫెక్ట్

## హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

సూర్య మాక్లూర్

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు విధిస్తూ నిజామాబాద్ ఎస్సీ,ఎస్టీ కోర్టు మంగళవారం తుది తీర్పు వెలువరించింది.ఈ కేసులో ఏ-1గా ఉన్న దుబ్బాక లక్ష్మణ్ (34) గ్రామం సారంగాపూర్,నిజామాబాద్,ఏ-2 గా ఉన్న నర్ర ఎల్లయ్యా (31) పెర్కిట్ గ్రామం,ఆర్మూర్ మండలం ఏ-2 గా ఉన్న నేరస్తుడు 2023 సంవత్సరంలో చనిపోవడంతో ఏ- 2 కేసు విరమించడం జరిగింది.ఏ -1 గా ఉన్న నేరస్తుడికి ఎస్సీ,ఎస్టీ కోర్టు సెకండ్ క్లాస్ అదనపు జడ్జి శ్రీనివాస్ తీర్పు వెలువడించడం జరిగిందని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## బాలరాజు గౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయం

### కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం పాల్గొన్న జిల్లా కలెక్టర్

సూర్య కామారెడ్డి



కళాశాల పూర్వ విద్యార్థి, పారిశ్రామికవేత్త, జెర్సీ డైరీ వ్యవస్థాపకులు చింతల బాలరాజ్ గౌడ్ 65.వ జయంతి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి చింతల బాలరాజ్ గౌడ్ స్మారక సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా గౌరవ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని చింతల బాలరాజ్ గౌడ్ సామాజిక సేవ స్ఫూర్తిదాయకమని పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమని,రక్తదానం అనేది ప్రతి ఒక్కరు చేయాల్సిన సామాజిక బాధ్యత అని తెలిపారు. జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్ని జన్మలకన్నా మానవజన్మ ఉత్తమమైనదని మనిషి భూమ్మీద వచ్చి పోవటానికి కాదు ఇచ్చిపోవటానికని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత,సామాజిక స్పృహకలిగి ఉండాలని కళాశాల పూర్వ విద్యార్థి చింతల బాలరాజు గౌడ్ ఓ మహోన్నత వ్యక్తి అని ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కళాశాల అభివృద్ధిలో, పూర్వ విద్యార్థుల అధ్యక్షునిగా చురుకైన పాత్ర పోషించారని 50 లక్షలు నిధులు వెచ్చించి కళాశాలకు ఆడిటోరియం నిర్మించారని ఈ ప్రాంతం యొక్క పురోగతి మరియు సంక్షేమం కోసం పాటుపడ్డారు వారు భౌతికంగా మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరమని కళాశాలకు వారు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.కళాశాల అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని వందమందికి పైగా రెడ్ క్రాస్ సొసైటీ, ప్రభుత్వ వైద్యశాల సహకారంతో రక్తదానం చేయటం సంతోషకరమని, రక్తం సరైన సమయంలో అందకపోవటం వల్ల ఎంతోమంది తమ ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం చేయడంలో సందేహాలు, అపోహలను తొలగిం చడానికి స్వయంగా రక్తదానం చేశారు.చింతల బాలరాజు గౌడ్ కుటుంబ సభ్యులు మంగమ్మ, నితిన్ గౌడ్, మౌనిక వారికి, కళాశాలకు ఉన్న అనుబంధాన్ని గురించి గుర్తుచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏఎన్ఓ లెఫ్టినెంట్ డాక్టర్ ఏ. సుధాకర్, ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రాజ్ గంభీరావు, డాక్టర్ శారద, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ఆచార్యులు డాక్టర్ దినకర్ చిన్న, ఎన్.రాములు, అంకం జయప్రకాష్, డాక్టర్ జి శ్రీనివాసరావు, శ్రీవల్లి ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న ఎల్లారెడ్డి కి మందకృష్ణ మాదిగ రాక

- పెంచిన పెన్షన్ సాధనకై సన్నాహక సదస్సు
- వికలాంగులు చేయూత పెన్షన్ దారులంతా తరలి రావాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి మంథని సామ్యెల్ మాదిగ ,
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు మాదిగ..!

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డిలో ఎమ్మార్పీఎస్ అను బంధ విభాగాల ముఖ్యుల తో స్థానిక మార్కెట్ కమిటీ కార్యాల యం లో సమావేశం ఏర్పాటు చేశారు ఈకార్య క్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి మంథని సామ్యెల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరైనారు, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవయవ లోపాలతోఎలాంటిపనులు చేసుకోలేకున్నవారికి, కన్న తల్లిదం డ్రులకు, తోడబుట్టిన వారికి, జీవిత భాగస్వాములైనవారికి,ఇటు కుటుం బంలో,అటు సమాజంలో వివక్షతకు గురి అవుతున్నవికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం బాధాకరం విషాదకరం అని తెలియ జేశారు అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి కంతి పద్మారావు మాదిగ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూ త పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మో సాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని పెన్షన్ దారుల అందరికీ అండగా నిలబడుతామని పేర్కొన్నారు ఈ కార్యక్ర మంలో, మండల అధ్యక్షులు రామగల్ల శివానందం మాదిగ, సీనియర్ నాయకులు పెద్దబూరి గంగారాం మాదిగ, ఎల్లుబాబు, శ్రీను, నాగరాజు, సామ్యెల్, సైదులు, సంగయ్య పొలు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిఆలయంలో అన్నదానం

సూర్య నసురుల్లాబాద్.

నసురుల్లాబాద్ మండలం బొమ్మన్ దేవ్‌పల్లి గ్రామంలోని పోశెట్టిపల్లి శివారు లోబంగ్లా భక్తాంజనేయ స్వామి వద్ద మంగళవారం అన్నదా న కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమాన్ని అనుసూరి శ్రీనివాస్ నిర్వహిం చారు. అన్నదానకార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించా రు.భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయి లు, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, నస్రుల్లాబాద్ మండల సీనియర్ నాయకులు పెరిక రామన్న, అరిగే నారాయణ, అనిల్ సెట్ గుప్తా, కందిపెద్దమల్లేష్, ఉల్లెంగ గోపి, పర్వయ్య, కిష్టయ్య, ఆకుల శ్రీనివాస్, కొప్పుల సాయిలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

## - సీ.పీతో కలిసి బ్లాక్ స్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**జిల్లా నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి జిల్లా పరిధిలోని 63వ నెంబర్ జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి జాతీయ రహదారుల సంస్థ, పోలీస్, రోడ్లు-భవనాలు, పంచాయతీ రాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు చర్చించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో జాతీయ రహదారుల సంస్థ ఈ.ఈ ఎ.మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, హర్ష, 108 ఈఎంఆర్ఐ సంస్థ ప్రతినిధి రామలింగేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఆరుబయటే తాగుతాం తాగి ఊగుతాం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల లోని గ్రామాలలోఉన్న వైన్స్ షాపు వద్ద మందుబాబులు మద్యం కొనుగోలు చేసి పక్కనే ఆరుబయట మద్యం సేవిస్తున్నారు. మరి అక్కడ మద్యం సేవించడానికి పర్మిట్ రూమ్ కూడా లేనప్పటికిని మందు బాబులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా మద్యాన్ని తాగుతూ కనిపిస్తు న్నారు. అలాగే గ్రామా శివారులో చెట్ల కింద మద్యం సేవించి వచ్చిపోయే జనాలకి తీవ్ర ఇబ్బంది కి గురి చేస్తున్నారు. వైన్ షాప్ వద్ద మద్యం సేవిస్తున్న విషయం వైన్ షాప్ యాజమాన్యం కనీసం పట్టించుకోని పోలీస్ శాఖకు సమాచారం అందించినట్లయితే మరో మారు ఈ ఇబ్బందులు కలగవని అంటున్నారు.పోలీస్ శాఖ విస్తృతంగా పర్యటన చేసి మందు బాబులపై చర్యలు తీసుకొని జైలు శిక్షలు విధించినప్పటికిని మందుబాబుల్లో మార్పు రావడం లేదు. ఆరు బయట మద్యం సేవించి అక్కడే ఖాళీ మద్యం సీసాలను పాడేయడం అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని వినియోగించి ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా చేయటం అనేది మందుబాబులకు అలవాటుగా మారింది. ఆరుబయట మద్యం సేవించినట్లయితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ శాఖ విస్తృతంగా అవగాహన కల్పించినప్పటికిని మందు బాబులు పెడచెవిన పెట్టడం పరిపాటిగా మారింది . దాబాల్లో మద్యం సేవించడం పై నిషేధం విధించిన పోలీస్ శాఖ ఆరుబయట మద్యం సేవిస్తున్న వ్యక్తులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధం మరియు దీనిని నివారించడానికి పోలీసులు చర్యలు తీసుకుంటారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వలన చట్టపరమైన సమస్యలు మరియు జరిమానాలు ఎదుర్కొనే అవకాశం ఉంది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## - ఎమ్మెల్యే కాటిపల్లి

**సూర్య- బిక్కనూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని భాగిర్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఇస్సన్నపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతుల గదులను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న విద్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన శాలలను పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని, మేను ప్రకారం భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు చక్కని బోధన అందించాలని సూచించారు. పాఠశాలలల్లో నెలకొన్న సమస్యలను తనకు వివరించాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి అధ్యాపకుల విద్యార్థుల సహకారంతో ఈ కాలేజీ పూర్వ విద్యార్థి కీర్తిశేషులు జెర్సీ బాల్రాజ్ గౌడ్ గారి జ్ఞాపకార్థం కాలేజ్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు , అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. అవసరమన్న వారికి ఆపదలో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడాలని, ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన విషయంలో రాష్ట్రంలోనే ముందుండాలని అన్నారు. మన జిల్లాకే కాకుండా చుట్టుపక్కల జిల్లాలకు కూడా రక్తాన్ని అందిస్తున్నామని, మన జిల్లాలోని జిల్లా అధికారులు, మరియు సిబ్బంది తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ప్రతి ప్రజావాణిలో కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం రాజన్న , కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు రఘుకుమార్, దస్థిరం, నరసింహం, రమేష్ రెడ్డి, కాలేజీ అధ్యాపకులు శ్రీనివాస్ రావు, సుధాకర్, కీర్తిశేషులు బాలరాజు గారి భార్య, పిల్లలు, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.



# వివాహ శుభకార్యంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని కాచాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ లింగాల కిష్టా గౌడ్ కుమారుని వివాహం మంగళవారం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధి మహమ్మద్ ఇలియాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బైండ్ల సుదర్శన్, గాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ రావు, ప్రణాళిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల దశరథం నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామిఆలయంలో అన్నదానం

**సూర్య నసురుల్లాబాద్.**

నసురుల్లాబాద్ మండలం బొమ్మన్ దేవ్‌పల్లి గ్రామంలోని పోశెట్టిపల్లి శివారులోబంగ్లా భక్తాంజనేయ స్వామి వద్ద మంగళవారం అన్నదా న కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమాన్ని అనుసూరి శ్రీనివాస్ నిర్వహించారు. అన్నదానకార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించా రు.భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయి లు, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, నస్రుల్లాబాద్ మండల సీనియర్ నాయకులు పెరిక రామన్న, అరిగే నారాయణ, అనిల్ సెట్ గుప్తా, కందిపెద్దమల్లేష్, ఉల్లెంగ గోపి, పర్వయ్య, కిష్టయ్య, ఆకుల శ్రీనివాస్, కొప్పుల సాయిలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు నగలు చోరీ

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని గుడి తాండకు చెందిన రత్నవత్ గంగ అలియాస్ రాధిక తాను ఇంట్లోని బీరువాలో దాచిన మూడు తులాల బంగారు అభరణాల గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు ఠాణాలో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై ఆంజనే యులు తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన నరేందర్ (34) అనే యువకుడు సోమవారం మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహి స్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతనిని మంగళవారం జిల్లా కేంద్రంలోని రెండవ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర చగా మద్యం సేవించిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు, 200 రూపాయల జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు వెళ్ళవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు

# ఘనంగా శ్రీ రంగనాతన్ జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి**

జిల్లా గ్రంధాలయ సంస్థ కామారెడ్డి నండి చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి SR రంగనాతన్ జయంతి ని ఘనముగా నిర్వహించారు.. 12th August 2025* *On the occasion of 134 Birthday of pad ma shri Dr. S. R. Ranganath an father of library Science in india.*జాతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్. ఎస్.ఆర్. రంగనాథన్ గ్రంధాల యోధ్యమములోని ప్రముఖులలో ఒకరు.ఈయన పుట్టిన రోజును జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటారు. జాతీయ గ్రంథాలయ దినోత్స వం ప్రతి సంవత్సరం ఆగస్టు 12న భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తారు. భారతదేశ గ్రంథాలయ పితామహుడు ఎస్. ఆర్.రంగనాథన్ గుర్తుగా ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 12న జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం లైబ్రేరియన్స్ డే జరుపుకుంటారు ఈ కార్యక్రమం లో గ్రంధాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

# వృద్ధుల, కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి

**సూర్య- భిక్కనూరు**

మహిళా సమైక్య ద్వారా వృద్ధ మహిళల కోసం, కిశోర బాలి కల కోసం నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, ఐకెపి ఫైనాన్స్ డిపిఎం రాజయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షులకు, వివోఏలకు సోషల్ మొబైల్జేషన్ పై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపిఎం సాయిలు మాట్లాడుతూ మహిళా సమైక్య ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రుణాలను అందించడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు రాజమణి, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు వివోఏలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ అధ్యక్షుడిగా ఎన్. రాజుదాస్

**సూర్య పిట్లం**

మండల కేంద్రం అయిన పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యలయంలో మంగళవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ మండల సమావేశం నిర్వ హించారు. సమావేశంలో పిట్లం మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం. యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్. రాజుదాస్, ఉపాధ్యాక్షుడిగా డి. నరేష్, సెక్రటరీగా ఎం. సురేష్, ఆర్గనైజేష న్గా ఎం.ప్రశాంత్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబ డిన కమిటిని పలువురు సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.